ము ర

మోదుకూరి వేంకటరత్నం

అది ప్రశాంత వనవాటిక. ప్రశాంత స్వరూపుడైన స్వామి పడమటి దిశన వాలుతున్న సూర్యుని చూస్తున్నాడు. ఆవాతావరణాన్ని భిన్నంచేస్తూ ఒకరాజకుమారుడు చేరాడు. అతడు యువకుడు. నడకలోని గాంభీర్యం ముఖంలోని వర్చస్సు ఘనమైన వంశగౌరవాన్ని చాటుతున్నాయి. అలసి చేరాడు ఆవనిముఖంలో వ్యథా కథనం కదను తొక్కుతున్నది.

ఋషి తన నిమీలిత నేత్రాల నెత్తి చూచి చిరునవ్వుతో నాహ్వానించాడు. రాకుమారుడాయన పాదాలదగ్గర కూర్చున్నాడు.

"వేటలో మార్గంతప్పావా! నాయినా" ఋషి వాత్సల్యంతో ప్రశ్నించాడు.

"కాదు ప్రభూ! సంఘ నియమాలచే వేటాడబడి పరుగిడి చేరిన నిర్భాగ్యుడను. ఇట్టి ప్రశాంతత కోసమై తహ తహలాడుతున్నాను. నన్ను మీశిష్యుడిగా ననుగ్రహించండి స్వామీ?" దీనంగా ప్రార్థించాడు యువకుడు.

"భగవంతుడలా నిర్ణయిస్తే నలాగే జరుగుతుంది. నీచరిత్ర తెలియజెప్పుము వత్సా!"

యువకుడు క్షణకాలం తటపటాయించినాడు. ఋషి వెన్నెలలవలె నవ్వాడు.

"ప్రభూ-ఆకనిపించు మహానగరం పాటపుత్త్రివాసిని. పాటలీపుత్త్రి సార్వభౌముని గర్భాన పుట్టిన నిర్భాగ్యుడిని. మహారాజ వంశంలో పుట్టిన నేరంచేత నన్ను సంఘం ఖైదు చేయచూచింది. నాహృదయ సర్వస్వమైన ప్రేమను తృణీకరించింది నాప్రేమైక నిధాన వేశ్యకావటం నాతప్పా?"

"సరిసరి - వివరంగా తెలియ జెప్పు నాయనా!"

"గత నెలలో జరిగింది నాజన్మదినోత్సవం. తత్సందర్భంలో జరిగిన సభకు రాజనర్తకి తనకుమారిని మొదటిసారి సభకు బహూకరించింది. సభలో నామె నృత్యం సభాసదుల హృదయాలను గంతు లేయించింది. ఆమె కనుగొన చూపు తూపులు నాహృదయాన్ని చేగొన్నాయి. నేనామెను ప్రేమించాను నాట్యాంతన నాపాదాలు వేదికదిగి యామె మెడలో నారత్నహారాన్ని వేయచేశాయి. ఆమె కృతజ్ఞత శిరమునెత్తి నాకనులవైపు చూచాయి. ఈలోకాన్నే మరిచి నేనామె హృదయాన్ని చూచాను. సభికులలో గుస గుస లారంభ మయాయి.. మహారాజు దర్బారును ముగించారు.

ఆరాత్రి మహారాణి ప్రధానియొకరి తరువాత నొకరు నాచేష్టను ఖండించారు. నానిశ్చయ ప్రేమను వారికి ప్రకటించాను. మరునాడు నాస్నేహితుని పంపాను వారి

యునికి తెలుసుకుందికి ... కాని, రాజ భటులు వారిని పురంనుండి బహిష్కృతులను చేశారు ... ఈకఠోర శాసనం భరించలేకపోయాను. రెండు లేత హృదయాలు కలియడమే నేరమా? నాటినుండి వెదకి వేసారాను. నాకొరకై రాజభటులు తిరుగుతున్నారు. సన్యాసిగా నయిన నన్ను వారు తలపరు నాకు సన్యాస మీయండి ప్రభూ.'

ఋషి పెద్దపెట్టున నవ్వ నారంభించాడు.

"వెఱ్ఱినాయినా ఇంత మాత్రానికేనా?"

"నిరాశాహతునికి మార్గాంతమేమి తండ్రీ"

"నిరాశనుండి నీవాశాపథంలో నడుగిడినా సన్యాసివయి సన్యాసి కర్మలనుండి విడువడి యాశ్రమాన్ని భగ్నం చేస్తావా?" ఋషి ప్రశ్నించెను.

"ఆశకవకాశం లేదు ఋషీ."

"ఆలోచించు అనాలోచిత మెల్లప్పుడు ప్రమాదభూతం" అని,

"తల్లీ కులలినీ. యీయతిదికి పానీయ మీయమ్మా" అని పిలచాడు.

లోనుండి సౌందర్య ఖనియైన పదహారేండ్ల కన్య వెలిజేరింది. రాజకుమారుడామెవైపు చూచాడు. నిర్ఘాంతుడై చూచి లేచినిలబడ్డాడు. ఆమె చేతులోని చెంబు చేయజారింది. మెరపువలె మెరసి కుటీరంలోకి తిరిగి చేరింది.

రాజకుమారుడు నిశ్చేష్టత నుండి మేల్కొని ఋషిపాదలపైబడి మ్రొక్కాడు.

"స్వామీ.. యీమె ...?" ప్రశ్నార్థకంగా గద్గదిక కంఠంతో చూచాడు.

"అవును ... రాజనర్తకి కుమారి ... మురళ. భరతనాట్య శిష్యురాలు రాజశాసనానికి వెరచి నా యాశ్రయంలో చేరింది."

మరునాడు వనవాటికలో వివాహం జరిగింది. తరు తరుణీలలామలు తమ శాఖాకరములకు సుమాక్షతలు జల్లాయి. వారి గర్భముక్తా ఫలమే చంద్రగుప్తుడు. చాణక్య ప్రియశిష్యుడు.

కుష్ఠు ★ బొల్లి

వగైరా మేహమచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స :—

క్యాటలాగు ఉచితము.

భాస్కర తైలము:- సర్వనొప్పులకు, కర్ణరోగములకు, దెబ్బలకు, తెగవులకు, పుండ్లకు, విషజంతువుల కాట్లకు, కలరా, ఋతుశూలలువగైరా అన్ని స్త్రీవ్యాధులకు గ్యారంటీగా పనిచేయును. సీసా వెల రు 2-0-0 అం. పూర్తి వివరములకు :

బి. వి. రెడ్డి అండ్ కో (రిజిష్టర్డు)

"భాస్కరాశ్రమము", గోపాలపురం, తూర్పుగోదావరిజిల్లా.